ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 10 మే, 2026 | పేజీలు : 04

## పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ధ్యేయం




# అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

విద్య, వైద్యం, మహిళా సాధికారతకు ప్రాధాన్యం


వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

220 మంది అంగన్‌వాడి టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

**ప్రజాపక్షం/మెదక్/అల్లాదుర్గం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, మహిళా సాధికారత, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు, శిశువులు , వికలాంగులు, వయో వృద్దుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. శనివారం మెదక్ జిల్లా అల్లాదుర్గం, రేగోడ్, టేగోడ్, శంకరంపేట (ఎ) మండలాలకు చెందిన 220 మంది అంగన్‌వాడి టీచర్లకు స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్‌తో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతే అంగన్‌వాడి వ్యవస్థను కాపాడుకోవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాల బలోపేతానికి చర్యలు చేపడుతున్నామని, పక్కా భవనాల నిర్మాణంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. గర్బిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం పోషకాహారం, ఆరోగ్య సేవలు, టీకాలు, ప్రీస్కూల్ విద్య వంటి అనేక సేవలను ఉచితంగా అందిస్తోందన్నారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఒక పూట సంపూర్ణ భోజనం, 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు హోమ్ రేషన్ అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య, సంక్షేమ సేవల అమలులో ఎఎన్‌ఎం లు అంగన్‌వాడి టీచర్లు, సూపర్వైర్లు ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, ఎఎమ్‌సీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, ఆర్‌డిఓ రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, సిడిపీఓ పద్మలత, ఐసిడిఎస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# నీతులు చెప్పేందుకేనా?



పేకాటలో దొరికిన
'ఆదర్శ సర్పంచు'

**ప్రజాపక్షం/రామాయంపేట:** ఎన్నికల సమయంలో గ్రామ ప్రగతికి పాటుపడుతానని, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని గంబీరమైన హామీలు ఇచ్చి గెలిచిన ఓ సర్పంచు తీరు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన పదవిలో ఉండి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతూ పట్టుబడడం రామాయంపేట మండలంలో తీవ్ర సంచలనం సృష్టించింది. మండల పరిదిలోని ప్రగతి ధర్మారం గ్రామ సర్పంచు బండారి శ్రీనివాస్‌గౌడ్ గత రెండు రోజుల క్రితం రామాయంపేట మున్సిపల్ శివారులో పేకాట ఆడుతుండగా పోలీసులకు చిక్కాడు. నమ్మదగిన సమాచారంతో ఎస్‌ఐ పేకాట స్థావరంపై దాడులు చేయగా సర్పంచుతో పాటు మరో ఎనిమిది మంది పట్టుబడ్డారు. వీరి వద్ద నుండి 5 ద్విచక్ర వాహనాలతో పాటు 5వేల పైచిలుకు నగదు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాల్‌రాజు తెలిపారు. సర్పంచుగా గెలిచాక గ్రామంలో మద్యం అమ్మకూడదని యువత చెడుదారి పట్టవద్దని మద్యపాన నిషేదం విదించిన సర్పంచు ఇప్పుడు తానే వ్యసనాలకు బానిసై పేకాట ఆడుతూ దొరికిపోవడంతో గ్రామస్థులు మండిపడుతున్నారు. చెప్పేవి శ్రీరంగ నీతులని చేసేవి అసాంఘీక పనులు అన్న చందంగా సర్పంచు వ్యవహారం ఉందని ఇలాంటి చర్యలతో యువతకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పట్టించుకోవాల్సిన నాయకుడు ఇలాంటి జూద క్రీడల్లో మునిగితేలడంపై మండల వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ఆకట్టుకున్న పురాతన కథలు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని చెంద్రుగూడెం గ్రామంలో గత మూడు రోజులుగా మాల కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన పురాతన కథలకు మాల కులస్తులు ఆకట్టుకున్నారు. కథల నిర్వాహకులు ఎడ్ల శ్రీనువాస్ పస్తాం రవి ఎడ్ల సారయ్య పస్తాం సమ్మయ్య వాగుమడి రాజయ్య వారితో పాటు మరికొంత మంది హాజరై మూడు రోజుగా కథలు నిర్వహించారు.శివపార్వతుల కళ్యాణం ఆది పురాణం శివకథ మాల వివిధ పురాతన కథలు కాలక్షేప కార్యక్రమం భక్తి భావనల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి గ్రామ ప్రజలు యువత మహిళలు వృద్దులు ఆధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు. కథలకు తమ ప్రత్యేక శైలిలో శివపార్వతుల వివాహ ఘట్టాన్ని హృద్యంగా వివరిస్తూ భక్తులను అలరించారు. పరమశివుడి తపస్సు పార్వతీదేవి భక్తి హిమవంతుని యాగశాల వైభవం దేవతల సంబరాలు వంటి అంశాలను భావోద్వేగపూర్వకంగా వినిపించారు. అదేవిధంగా మహాబారతం రామాయణం భాగవతంలోని ఎన్నో విశిష్ట ఘట్టాలను కూడా వివరిస్తూ పురాతన సంస్కృతిని ప్రజలకు చేరవేశారు. కథా కాలక్షేపంలో భాగంగా భక్తి గీతాలు హారతులు వాద్య విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కథలకు చెప్పిన నీతి సందేశాలు యువతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపోందించాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈసందర్భంగా గ్రామ పెద్దలు అంతరించి పోతున్న కథలకు ఊపిరి పోస్తూ మాలలను చైతన్యం పరిచే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో పురాతన కథలు పరిరక్షనకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని గ్రామ పెద్దలు తెలిపారు. మాల కులస్తులు ఐక్యంగా ముందుకు వచ్చి భక్తి సంస్కృతి సంప్రదాయాలను కాపాడే దిశగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కోన్నారు.కార్యక్రమానికి ముందుండి సహకరించిన మాల సంఘం నాయకలు బేతం లక్ష్మి నారాయణ సదువాల యాకస్వామి పత్తేం ఉపేందర్ దోమ వెంకన్న పూల వెంకటస్వామి గోనె శోభన్ దోమ సారయ్య చీదురు హరీష్ బత్తుల మాదగిరి దోమ ఉపేందర్ గుండు శ్రీకాంత్ మాల కులస్తులు పాల్గోన్నారు.



## శ్రీసోమేశ్వర ఆలయానికి ఎసిని బహుకరించిన భక్తుడు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి భక్తుడు ఏసీని సమర్పించినట్లు ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొడకండ్ల మండ కేంద్రానికి చెందిన వలబోజు ఉపేంద్ర చారి అరుణ దంపతుల 50 వివాహ వార్షికోత్సవ సందర్భంగా రూ.50వేల విలువైన ఏసీని దేవాలయంలోని చండిక అమ్మవారి ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు.

## దశదినకర్మలకు హాజరై పరామర్శ

**ప్రజాపక్షం/తాడ్వాయి:** తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన పురుషోత్తం సారయ్య కొన్ని రోజుల క్రితం మృతి చెందగా శనివారం వారి స్వగృహంలో జరిగిన దశదిన కర్మలకు ములుగు జిల్లా మాజీ జడ్పి చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా మాజీ జడ్పి చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, మాజీ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి బడే దామోదర్ హాజరై నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమలో కాల్వపల్లి గ్రామ పెద్ద మనుషులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి 17 వరకు నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన స్వియ విధానం, ఫార్మర్ రిజిస్ట్రీ , తదితర అశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సీఎస్ రామకృష్ణారావు హైధరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ కార్యక్రమానికి జేసి బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ అగ్రిస్టాక్, పార్మర్స్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. జనగణనలో భాగంగా స్వియ గణన విధానం అత్యంత ప్రాధాన్యతతో జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు స్వియ గణనలో పాల్గొని ఖచ్చితమైన వివరాలు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీసీలో అధికారులు రంగారావు, నూరుద్దీన్, చిన కోట్యా నాయక్, రామకృష్ణ, పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలిగితే పోరాటాలకు సిద్ధం: బిజెపి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులకు ఇబ్బంది కలిగితే పోరాటాలకు సిద్ధమని బీజేపి మండల అధ్యక్షులు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని అలియాబాద్ దగ్గర ఏర్పాటుచేసిన ఐకేపీ సెంటర్‌లో గత 20 రోజులుగా దాదాపు 10వేల బస్తాలు కాంటా వేసి అక్కడే వదిలిపెట్టడం వల్ల మొక్కజొన్న, వడ్లు పండించి రైతులు అవస్థలు పడుతున్న విషయం రైతుల ద్వారా తెలుసుకుని బీజేపి మండల కమిటి ఆద్వర్యంలో వర్ధన్నపేట ఘనపూర్ రహదారిపైన ధర్నా నిర్వహించడం జరిగింది. అధికారులతో మాట్లాడి రైతుల వడ్లు, మొక్కజొన్న తరలిస్తారని నిర్ధారణ చేసుకున్న అనంతరం ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా ,రాజుగౌడ్, నాయకులు మదన్ మోహన్, రమేష్, రవి, యాకస్వామి, యాదగిరి, పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ నిర్వాహకులు సహకరించాలి



**ప్రజాపక్షం/కమలాపూర్:** బెల్ట్ షాపుల రహిత గ్రామంగా కమలాపూర్ ను తీర్చిదిద్దడానికి సహకరించాలని బెల్ట్ షాపుల నిర్వహకులకు కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 15 నుంచి కమలాపూర్ లో బెల్ట్ షాపులు పూర్తిగా నిషేదిస్తూ గ్రామంపచాయతి పాలకమండలి తీర్మానం చేసిన నేపథ్యంలో బెల్ట్ షాపుల నిర్వాహకులతో శుక్రవారం గ్రామపంచాయతి ఆవరణలో గ్రామ పంచాయతి పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...సమయపాలన లేకుండా విచ్చలవిడిగా మద్యం అధిక ధరలకు విక్రయాలు సాగిస్తూ అనేక అనర్థాలకు రోడ్డు ప్రమాదాలకు నేరాలు పెరిగేందుకు కారణమవుతున్న బెల్ట్ షాపులు కమలాపూర్ లో లేకుండా చేసేందుకు గ్రామపంచాయతి పాలకమండలి తీర్మానం చేసింది. గ్రామపంచాయతి తీసుకున్న నిర్ణయానికి కట్టబడి బెల్ట్ షాపుల నిషేదంకు బెల్ట్ షాపుల నిర్వాహకులు సంపూర్ణ సహకారం అందించాలని సర్పంచ్ పబ్బు సతీష్ కోరారు. ఈనెల 15వ తేది నుంచి గ్రామంలో బెల్ట్ షాపులు పూర్తిగా నిషేదం అమలు అవుతుంది. ఈ నిషేదాన్ని ధిక్కరించి ఎవరైనా బెల్ట్ షాపులో మద్యం విక్రయిస్తే వారికి రూ. 10 వేల జరిమానా విధించబడుతుంది. పట్టించిన వారికి రూ. 2వేల బహుమతి అందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమానికి దృష్టిలో పెట్టుకోని గ్రామపంచాయతి పాలకవర్గం బెల్ట్ షాపులు నిషేదిస్తూ తీసుకున్న నిర్ణయానికి పలువురు బెల్ట్ షాపు నిర్వాహకులు సంపూర్ణ మద్ధతు తెలిపారు. ఈ సందర్భంగా సదానందం ను సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకమండలి సభ్యులు అభినందించారు.

## ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో కొనసాగుతున్న ఉత్సవాలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ బస్టాండ్ రోడ్డు లోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం రోజున ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకము, 1001 వడలతో వనమాల సహస్రనామార్చనతో ఆకు పూజ అలంకరణ అర్చనలు దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్రహ్మోత్సవాల 8 రోజు అఖండ రామ నామ పారాయణ మహోత్సవం ఉదయం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు రామ నామ పారాయణం జరపబడునని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ వేముల శ్రీనివాసు పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కర్రు దశరథ్, గంద్రతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం బిక్ష ఏర్పాట్లు చేయగా దాదాపు 500 మందికి హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు



**ప్రజాపక్షం/రాయపర్తిః** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పతంగి రేవంత్ గౌడ్ మానసల వివాహం కిష్టపురం క్రాస్ రోడ్డులోని విఆర్ గార్డెన్స్‌లో జరుగగా ఈ వివాహ వేడుకల్లో శనివారం రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, లేతాకుల రంగారెడ్డి, గజవెల్లి ప్రసాద్, చినపాక రాజబాబు, పెద్దగోని జీవన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ దుష్టపాలన చేస్తుంది



**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఎరుకల దివాకర్ అధ్యక్షతన పత్రిక సమావేశం నిర్వహించాగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల బీజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడుతూ రేపు సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో ప్రధానమంత్రి మోడీ భారీ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.రాష్ట్రంలో రెండున్నర సంవత్సర కాలంలో కాంగ్రెస్ దుష్టపాలన చేస్తున్నారని,అభివృద్ధి పనులు ఏమీ లేవని,ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు.ఈ రాష్ట్ర కాంగ్రెస్ అభివృద్ధిని మరిచారు అని, దోచుకోవడం, దాచుకోవడం కాంగ్రెస్ పని అని, రాష్ట్రంలో అభివృద్ధి ఏమి జరగడం లేదని,నిరుద్యోగులను వంచించారని,వృద్ధాప్య పెన్షన్ పై వృద్ధులను వంచించారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపైన ప్రజలు విరక్తి చెందారని,బెంగాల్ లో బిజెపి రావడం ప్రజలు సంతోషిస్తున్నారని దేశం మొత్తం కాషాయ వనం కాబోతుందని రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అభివృద్ధి చెందుతుందని ప్రధానమంత్రి మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హెండిగా రాజేశ్వర్ రావు,గోగుల రాజిరెడ్డి,గోనెల కోటీశ్వర్,రవీందర్ యాదవ్,తిరుపతి రెడ్డి,వజ్రం,మధుసూదన్ రెడ్డి,రమేష్ హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## అన్యాయంగా నా భూమి ఆక్రమిస్తున్నారు



**ప్రజాపక్షం/కాటారం:** అన్యాయంగా తన భూమిన ఆక్రమిస్తున్నారని రైతు గుడిదేవుని వెంకట స్వామి ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ వారసత్వంగా వస్తున తన పట్టా భూమిని కొందరు స్వార్థపరులు అక్రమంగా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కాటారం మండలం పోతుల్వాయి గ్రామ శివారులో గల 235,245,251/1 సర్వే నంబర్లు గల తన పట్టా భూములు వారసత్వంగా వస్తున్నాయని అన్నారు.రాజకీయ నాయకులతో కలిసి కొందరు భూ ఆక్రమణదారులు అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి ఖబ్జాకు ప్రయత్నిస్తున్నారని రోపించారు. ఇదే కాకుండా పత్రికల్లో,చానళ్లలో తనపై తప్పుడు ఆరోపనలు చేస్తూ మానసికంగా,శారీరకంగా వేధింసులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ విషయం పై అధికారులకు,మంత్రులకు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని అన్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు నిజానిజాలు తెలుసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

## ప్రతిభా పురస్కార్-2026 కు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సంగెం :** మండలంలోని ప్రతిభావంతులైన్న విద్యార్థులను మరియు ఉద్యోగ "విజేతలను ప్రోత్సహించేందుకు 2026 ప్రతిభా పురస్కార్ అవార్డ్స్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త పులి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**పురస్కారానికి అర్హతలు:**

**ఈ క్రింది విభాగాల్లో ప్రతిభ చాటిన వారు దరఖాస్తు చేసుకోవడా-నికి అర్హులు:**

**ఇంటర్మీడియట్:** 900 మార్కులకు పైగా సాధించిన వారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం: 440 మార్కులకు పైగా సాధించిన వారు.

పదో తరగతి: 500 మార్కులకు పైగా సాధించిన వారు. ఉన్నత విద్య/ఉద్యోగం: మెడికల్ సీటు సాధించిన వారు మరియు ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు.

**దరఖాస్తు విధానం – కావలసిన పత్రాలు:** అర్హత కలిగిన అభ్యర్థులు తమ వివరాలను వాట్సాప్ ద్వారా పంపాల్సి ఉంటుంది.

1.ఇంటర్నెట్ మార్కుల జాబితా (Marks List) 2. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో 3.గ్రామం పేరు 4 మొబైల్ నంబర్

పైన పేర్కొన్న పత్రాలను పులి రాజశేఖర్ గారి మొబైల్ నంబర్ 9133700833 కు వాట్సాప్ చేయగలరు తెలుపడం జరిగింది

## హనుమాన్ శోభాయాత్రలో... భక్తిమయం

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావికుటీరం హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకోని హనుమాన్ శోభాయాత్ర కన్నుల పండుగగా సాగగా కమలాపూర్ ప్రజలకు భక్తిమయంతో యాత్ర సాగిపోయింది. కార్యక్రమంను కమలాపూర్ గ్రామంలోని పనుగట్ల నుండి తీగల బావి కుటీరం వరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. హనుమాన్ దీక్షపరులు జై శ్రీరామ్ అనేనదిస్తూ నృత్యాలు చేస్తూ డిజె సౌండ్ తో ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ... హనుమాన్ భక్తులు భక్తిశ్రద్ధలతో హనుమాన్ మాల ధరించి నియమ, నిష్టలతో ప్రత్యేక పూజలు చేసి భగవంతున్ని వేడుకోవడం జరిగిందన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, ఆ భగవంతున్ని దీవెనలు ప్రతి ఒక్కరికి అందాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు. వార్డు సభ్యులు, బిజెపి నాయకులు బండి కళాందర్, తుమ్మ శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్ణాహుతి హోమం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఉన్న శ్రీమల్లిఖార్జున స్వామి దేవస్థానం ఆవరణలో హనుమాన్ మాల దీక్ష స్వాములు శనివారం పూజారి ఉగ్రదండి పుణ్యమూర్తి శర్వ ఆధ్వర్యంలో పూర్ణాహుతి హోమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ హోమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న అనంతరం తీర్థప్రసాదాలను కూడా స్వీకరించడం జరిగింది.

## జనగణనకు అందరూ సహకరించాలి

**ప్రజాపక్షం/మెదక్ :** జనగణన 2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగణనలో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని తెలిపారు. మే 10 రాత్రి 12.00 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ముగియనున్నందున ప్రతి ఒక్కరు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు. 11 నుండి జనగణన ఇంటింటి సర్వే ఉంటుందని ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునే విధానమే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాలన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, వనరుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో జనగణన సమాచారం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు సరైన వివరాలను నమోదు చేసి జనగణన కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా జనాభా ప్రతిపాదికన నిధులు కేటాయించడం లో కూడా జనగణన ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ జనగణనను తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు.

## ఉపాధి హామీ పని హక్కులను పరిరక్షించుకోవాలి




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఉపాధి హామీ పని హక్కులను కార్మికులు ఐక్యంగా పరిరక్షించుకోవాలని డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ పిలుపునిచ్చారు. శనివారం నిజాంపేట్ మండలం చల్మేడ గ్రామంలో డీబీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధి హామీ హక్కుల పరిరక్షణ యాత్రలో ఆయన మాట్లాడారు. చెరువులో పూడికతీత పనులు చేస్తున్న కూలీలతో సమావేశమై వారి సమస్యలపు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న కొత్త చట్టాల వల్ల ఉపాధి హామీ కార్మికుల హక్కులు దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న 100 రోజుల ఉపాధి హక్కును తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమరిశించారు. కూలీలకు పని ప్రదేశాల్లో నీరు, నీడ, ప్రథమ చికిత్స, ఓఆర్ఎస్, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించాలని, చేసిన పనికి 15 రోజుల్లో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, ఉపాధి కూలీలు, మహిళలు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల పరిధిలోని చీ లపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ ఏడాది ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర గ్రేడ్ఏ రకం క్వింటాలుకు రూ.2389/ సాధారణ రకం క్వింటాలుకు రూ .2369/ కనీస మద్దతు ధర నిర్ణయించారని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్ర యించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకు ండా చూడాలని, తూకంలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆయన ఆదేశించారు. తేమ శాతం నిబంధనల ప్రకారం ధాన్యాన్ని శుభ్రం చేసుకుని కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభుదాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్, సంగమేశ్వర్, రాజేందర్ గౌ డ్, దేవేందర్, హరి ప్రసాద్ రెడ్డి, మండల సర్పంచ్లు ఫో రం అధ్యక్షుడు పెరుమాళ్ గౌడ్, ప్రవీణ్ సంతోష్, ఆ కుల శ్రీనివాస్, రవి నాయక్, సీఈఓ రవీందర్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ఆయకట్టుపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారంలో భాగంగా నిజాంపేట మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో సోమయ్య చెరువు ఆవరణలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ ఆయకట్టు విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ స్వప్న మాట్లాడుతూ చెరువుల మరమ్మత్తుతో రైతులకు ఉపయోగంగా ఉంటుందని చెరువులో పూడుకుపోయిన ఒండ్రు మట్టిని రైతుల పొలాలలో తరలించుకుంటే పంట దిగుబడులు వస్తాయని చెరువు పునరుద్ధరణ వల్ల నీటి విలువ పెంపొందించుకోవచ్చని తెలిపారు. జల వనరుల సమృద్ధిగా ఉపయోగించుకోవాలని చెరువులు బాగుంటేనే గ్రామం బాగుంటుందని చెరువులో నీటి నిలువ వల్ల గ్రామాలలో నీటి వనరులు సమకూరుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజు రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లేశం, సర్పంచ్ కనకరాజు, ఉప సర్పంచ్ మహేష్, ఇరిగేషన్ ఇన్స్పెక్టర్ మారాజ్, ఇరిగేషన్ లస్కర్ లచ్చయ్య, కార్యదర్శులు వెంకట నరసింహా రెడ్డి, ప్రశాంత్, రాములు, ఏఈఓ శ్రీలత వార్డు సభ్యులు మధు, ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి, గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# మూసీ,ఫ్యూచర్ సిటీపై ఉన్న ప్రేమ రైతులపై రేవంత్‌రెడ్డికి లేదు

కొనుగోలు కేంద్రాల్లో 40రోజులుగా నిరీక్షిస్తున్న రైతులు

మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట నియోజకవర్గంలో చిన్నకోడూరు మండల కేంద్రంలో పిఏసిఎస్‌లో సన్నష్వర్ ధాన్య కొనుగోలు కేంద్రాలను మాజీమంత్రి హరీష్ రావు సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో 40 రోజులుగా నిరీక్షిస్తున్న రైతుల బాధలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తరుగు, నిబంధనల పేరుతో రైతులను దోచుకుంటున్న కాంగ్రెస్ సర్కార్‌పై, సిఎం రేవంత్‌రెడ్డి వైఖరిపై హరీష్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ధాన్యం కొనుగోలుపై ఇప్పటివరకు ఒక్క రివ్యూ పెట్టలేదన్నారు. మూసి,ఫ్యూచర్ సిటీపై ఉన్న ప్రేమ కాంగ్రెస్ సర్కార్‌కు రైతులపై లేదన్నారు. వడ్ల కొనకు రైతులు మృతిచెందుతున్న ముఖ్యమంత్రికి సోయిలేదని విమర్శించారు. పొద్దున లేస్తే క్యాబినేట్ సబ్ కమిటి మూసి సుందరికరణకోసం మీటింగ్ పెడుతుంది తప్పా ఆరుగాలం కష్టపడిన రైతుల కొనుగోళ్ల మీద ఒక్క మీటింగ్ పెట్టలేదన్నారు. తాను రైతుబిడ్డ అని రేవంత్‌రెడ్డి చెప్పుకుంటారని.. రేవంత్‌రెడ్డి డూప్లికేట్ రైతుబిడ్డ అన్నారు. వడ్లతోపాటు సన్‌ష్లవర్,జొన్నలు మక్కలు, శనగలు తక్షణమే యుద్ధప్రతిపాధికన కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించాలని బిఆర్ఎస్ పక్షాన హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# మత్స్యసహకార సంఘంతో యువకులకు ఉపాధి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల పరిధిలోని చిలపల్లి గ్రామంలో శనివారం నూతన మత్స్యప్రాథమిక సహకార సంఘాన్ని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు సంజీవరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు, స్వయం సమృద్ధి, లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. చిలపల్లి గ్రామంలో ఎక్కువగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నందున ఇక్కడ ఉపాధి చేసే యువకులు ఎక్కువ మంది ఉన్నారని గ్రామ పెద్దలు మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేయాలని నా దృష్టికి తీసుకురావడంతో మత్స్యసహకార సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మత్స్యసహకార ద్వారా అనేక మంది యువకులకు ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సహకార సంఘం ద్వారా గ్రామిణ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి వర్గ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా వారి కుటుంబలకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మధుసూదన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెరుమాళ్ గౌడ్, రాజు కుమార్, రోమాల సాయిలు, రవీందర్, సుభాష్, రాములు, జైపాల్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రావు, శ్రీనివాస్, రవి, విఠల్ అనంత్, ఆనంద్, సంగయ్య, హరిప్రసాద్ రెడ్డి, శివ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**ప్రజాపక్షం/మెదక్ :** నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చిన తల్లులకు విషాదం నింపే విధంగా ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని శనివారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ పట్టణంలో ఓ మహిళ ఆడబిడ్డకు జన్మనివ్వగా చనిపోయింది అంటూ ప్రైవేట్ ఆస్పత్రికి సిబ్బంది ఆడ శిశువును ఇతరులకు అమ్ముకున్న ఘటనపై ఎమ్మెల్యే రోహిత్ తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే బాధ్యుల పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు జరిగితే ఏ పార్టీ వారైన ఎంతటి అధికారులు తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మానవత్వం మంటగలిగే విధంగా వ్యవహరించిన ఆసుపత్రికి సిబ్బంది ప్రవర్తించిన తీరు నాకెంతో బాధ కలిగించిందన్నారు. నవ మాసాలు మోసిన ఆ కన్నతల్లి సంతోషం లేకుండా కన్నీళ్లు మిగిల్చిన వారిని వదిలి పెట్టకుండా కటినంగా శిక్షించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ ఘటనకు పాల్పడిన బాధ్యులు ఎవరైనా వారిని కఠినంగా శిక్షించాలని ఆయన పునరుద్ఘాటించారు.

## బీడీ కార్మికులకు వేతనాల పెంపు పట్ల హర్షం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** తెలంగాణ రాష్ట్రంలోని సుమారు ఆరు లక్షల మంది బీడీ కార్మికులకు కనీస వేతనాలు పెంచుతూ బీడీ తయారీ దారుల సంఘం, కార్మిక సంఘాల మధ్య ఒప్పందం కుదిరిందని తెలంగాణ రాష్ట్ర బీడీ కర్మర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. ఈ నెల 7న మేడ్చల్ జిల్లా కేంద్రంలోని స్వాగత్ హోటల్‌లో జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఒప్పందం ప్రకారం నెలసరి ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న వేతనం పై రూ. 2200 పెంపు, బీడీ ప్యాకింగ్ కర్మర్స్‌కు రూ 4500 పెంపు, బీడీలు చుట్టే కార్మికులకు అదనంగా రూ. 6.92 పైసలు పెంచుతూ మొత్తం 15.33 శాతం వేతనాల పెంపునకు అంగీకరించారు. ఈ ఒప్పందం వే2026 నుంచి 2028 వరకు అమల్లో ఉంటుందని వివరించారు. ఎలాంటి సమ్మెలు లేకుండా చర్చలు విజయవంతంగా యుగియడంతో కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ చర్చల్లో రాష్ట్ర అధ్యక్షులు బి. గోవర్ధన్, ఎండి ముక్రమ్, అనుమల్ల గంగాధర్, అయ్యవార్ల లక్ష్మణ్, ఆది రంగారెడ్డి, హితేంద్రభాయ్, ధర్మేంద్ర గాంధీ, రష్మికాంత్ భాయ్, పటేల్ రాయన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

బిఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలి

ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** భూమి, భుక్తి, విముక్తికై నైజాం రజాకారుల వ్యతిరేకంగా పోరాడిన వీర తెలంగాణ రైతాంగ పోరాట యోధుల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించేందుకు పాఠ్యశాలలో చేర్చాలని, సూర్యాపేట జిల్లాను బి ఎన్ రెడ్డి జిల్లాగా మార్చాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అమరజీవి భీమిరెడ్డి నరసింహారెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఆనాడు నైజాం రజాకార్ల ఆకృత్యాల కింద పీడించబడుతున్న తెలంగాణ ప్రజలకు అండగా నిలబడి చైతన్యాన్ని నింపి ఆంధ్ర మహాసభ పేరుతో ఎర్ర జెండా చేత పట్టి గ్రామ స్వరాజ్యాలను ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచి ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు నల్ల నరసింహులు లాంటి వీరుల చరిత్రను కలిగించే విధంగా ఆదర్శ త్యాగధనుల చరిత్ర తెలుసుకోవడం ఎంతో అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, జిల్లా కమిటీ సభ్యులు కలకోట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

